క్లుప్తంగా

పెనుగొండలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు

పెనుగొండ: ముస్లిం సోదరుల పవిత్రమాసం రంజాన్ మాసం సందర్భంగా పెనుగొండ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి,వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం మసీదులో ముస్లీం సోదరులు ఇఫ్తార్ విందు స్వీకరించారు. లోక సంక్షేమం కోసం ముస్లిలు ప్రార్థనలు చేయాలని నరేష్ రాజు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతిసీడి వెంకటేశ్వర రావు(పెద్ద), పోడూరి రామయ్య, ఇమామ్‌మహ్మద్ దిల్సాద్, ముస్లీం సంక్షేమ సంఘ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరా , కార్యదర్శి షేక్ బాషా పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో నామినేషన్లు, అఫిడవిట్ నమూనా పత్రాలు అందుబాటులో ఉంచామని, ప్రతి ఒక్కరూ ఎన్నికలను సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆచంటలోని కార్యాలయంలో నిర్వహించినసమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుగుణంగా సరైన విధానంలో నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. అసంపూర్తిగా, తప్పులతో నామినేషన్లు దాఖలు చేస్తే ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కోల్పోవాల్సి వస్తుందన్నారు. నామినేషన్లు, ఫాం-26 అపడివిట్ వంటి అంశాలుపై సందేహాలు నివృత్తి చేయడానికి కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐపీ శెట్టి, ఎలక్షన్ డీటీ ఎం రామ్ ప్రసాదరాజు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు బంగారు నేత్రాల సమర్పణ

యలమంచిలి: అడవిపాలెం గ్రామదేవత కనకదుర్గమ్మ అమ్మవారికి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కుటుంబ సభ్యుడు బొలిశెట్టి తేజ స్వామి నాయుడు, పార్వతి దంపతులు శుక్రవారం బంగారు నేత్రాలు, బొట్టు, ముక్కుకు నత్తు సమర్పించారు. ఆలయ అర్చకులు సుదర్శనం శ్రీనివాసాచార్యులు నూతన ఆభరణాలకు దాత దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి అలంకరించారు. పూజలో పాల్గొన్న మహిళలు అందరికీ తేజ స్వామినాయుడు, పార్వతి దంపతులు పసుపు, కుంకుమ, పువ్వులు, జాకెట్టు తాంబూలం ఇవ్వగా, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి డాలర్ అందజేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు బొలిశెట్టి రావులియ్య, పితాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరుగోరుమిల్లిలో ప్రతిష్ఠాపనోత్సవం

పెనుగొండ: మండలంలోని కరుగోరుమిల్లిలోని శ్రీలక్ష్మీ గణపతి ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం తంగెళ్ల మాచర శ్రీరామమూర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన, పూజలు, అభిషేకంలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, ముత్యాలనాగేశ్వర రావు, ముత్యాల జగ్గారావులు పాల్గొన్నారు.

ముగిసిన స్పెక్ట్రా ఉత్సవం



వాసవీలో సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం మండలం వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా సాగుతున్న సాంకేతిక ఉత్సవం స్పెక్ట్రా 2కె24లో ముగింపు సందర్భంగా గురువారం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో హుషారెక్కారు. సరదా నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ అధ్యక్షుడు గ్రంధి సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాల్లో విద్యార్థుల్లోని సృజనాత్మకత బయట పడుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అబ్బుర పర్చాయని, భవిష్యత్‌లో ఇవి స్టార్టప్‌లుగా మారాలని కోరుకుంటున్నామన్నారు. డిగ్రీ ఎలా పూర్తి చేశామన్నది ప్రధానం కాదు ,విద్యార్థులు ఏం నేర్చుకున్నారనేది జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఉత్తమ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు కార్యక్రమ కో ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు అభినందించారు.

నేడు గుంపర్రులో గుడాల గోపి ప్రచారం

యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) శనివారం ఉదయం మండలంలోని గుంపర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైద్యసేవల్లో సరికొత్త విప్లవం

- ఇంటి వద్దే రోగులను పరీక్షిస్తున్న వైద్యులు
- గ్రామాల్లో రూ.4.73 కోట్లతో 21 హెల్త్ క్లినిక్‌లు

పాలకొల్లు సెంట్రల్: ప్రతి మనిషికీ ముఖ్యంగా కావలసింది విద్య, వైద్యం. వీటిని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు నేడు పథకం ద్వారా విద్యలో అనేక సమూల మార్పులు తీసుకువచ్చారు. అలాగే పేద ప్రజలకు వైద్యం కూడా అందుబాటులో ఉండాలనే సంకల్పంతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల పేరుతో నియోజకవర్గంలో అనేక హెల్త్ క్లినిక్‌లు, అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటుచేశారు. పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు బంగారు వారి చెరువు గట్టు ప్రాంతంలో, కొత్తపేట ప్రాంతాల్లో అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో కొత్తపేటలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించగా బంగారు వారి చెరువుగట్టున ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను రూ.10 లక్షలతో మరమ్మతులు చేయించారు. అలాగే నియోజకవర్గంలో పాలకొల్లు మండలంలో 12, యలమంచిలి మండలంలో 15 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కో క్లినిక్‌కు రూ. 17.50 లక్షల వ్యయంతో రూ.4.73 కోట్లు కేటాయించారు. గర్భిణులు, బాలింతలకు నిత్యం వైద్య పరీక్షల నిర్వహిస్తుంటారు. ప్రభుత్వం నుండి వచ్చే సర్వేలు, నేషనల్ ప్రోగ్రాములు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి రోజూ ఒక్కో మండలంలో హెల్త్ క్లినిక్‌ల ద్వారా సుమారు 600 వరకూ ఓపీ చూసి అవసరమైన మందులు అందజేస్తున్నారు.



కొత్తపేట విలేజ్ హెల్త్ క్లినిక్



కలగంపూడి హెల్త్ సెంటర్

అర్బన్ సెంటర్‌లలో మెరుగైన వైద్యం



పట్టణంలో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లలో మెరుగైన సేవలను అందిస్తున్నాం. ఆయా సెంటర్ల వద్ద కొలస్ట్రాల్, కిడ్నీ, లివర్, సీబీసీ, మలేరియా, డెంగీ వంటి ఇలా సుమారు 60 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తాం. ప్రత్యేకంగా ప్రతి నెలా 9న గర్భిణులకు ప్రత్యేక శిబిరం ద్వారా ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ ఇస్తాము. అర్బన్ హెల్త్ సెంటర్లలోనే కుక్క కాటుకు ఏఆర్‌వీ ఇంజక్షన్ వేస్తారు. ప్రతి బుధవారం, శనివారం పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తున్నాం.

– డాక్టర్ జి.హేనా, అర్బన్ హెల్త్ సెంటర్, కొత్తపేట

ప్రత్యేక సేవలు అందజేత



నెలకి రెండురోజులు ఫ్యామిలి ఫిజీషియన్ నిర్వహిస్తాం. ఉదయం ఓపి చూసి మధ్యాహ్నంనుండి ఇంటికి వెళ్లి వైద్యం చేస్తున్నాం. అలాగే అంగన్‌వాడీ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తాం. వారిలో రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్, ట్యాబ్‌లెట్‌లు అందజేస్తాం. ప్రతి క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) సభ్యులను నియమిస్తున్నాం. వీళ్ల ప్రతీరోజు ఓపి చూసి రోగులకు మందులు అందజేస్తారు. ఇక్కడ 14 టెస్ట్‌లకు పరీక్షలు చేస్తాం. అలాగే 67 రకాలు మందులు అందుబాటులో ఉంటాయి.

– డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్, లంకలకోడేరు పీహెచ్‌సీ



సగంచెరువు హెల్త్ క్లినిక్



నార్సిమెరక వెల్‌నెస్ సెంటర్



రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



ప్రచారంలో భాగంగా 6వవార్డులో హోటల్‌లో అట్లు వేస్తున్న శారదావాణి

నరసాపురం: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నరసాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదా వాణి ప్రజలకు సూచించారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి శుక్రవారం పట్టణంలోని 6వ వార్డు గంటాలమ్మ గుడి ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శరదావాణి ఓ హోటల్‌లో అట్లు వేయడం ఆకట్టుకుంది. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ తదితరులు ఉన్నారు.

సీతారామపురంలో..

నరసాపురం రూరల్: తన తండ్రి ముదునూరి ప్రసాదరాజుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరుతూ ప్రసాదరాజు తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. శుక్రవారం సీతారంమపురం సౌత్ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైలాబత్తుల సోని, చినిమిల్లి చందు, దొండపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శ్రీకృష్ణంరాజు

సీఎం జగన్‌కు అండగా నిలవాలి



కాపవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా మేలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ప్రతి ఓటరూ నిలవాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు మండలం కాపవరంలో శుక్రవారం గుడాల గోపి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కాపవరంలో బడుగు, బలహీన, దళిత వర్గాలతో పాటు ఓసీ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగారు. గుడాల గోపి భార్య మంగ తాయారు, కుమారుడు సాయిబాలాజీ ప్రచారంలో పాల్గొని ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా గోపి విలేకరులతో మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో ఏ ఇంటికెళ్లినా ఓటర్ల మనోభావాలు తనకు అర్థమవుతున్నాయని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వారు పొందిన లబ్ధిని వివరిస్తున్నారన్నారు. సీఎం జగన్ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు.

నిజాలను కూడా అబద్ధాలుగా చెప్పే ఎమ్మెల్యే నిమ్మల...

పాలకొల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గత పదేళ్లుగా పనిచేస్తున్నప్పటికీ నియోజకవర్గానికి శాశ్వతమైన ప్రాజెక్టు ఏమీ తీసుకురాలేకపోయారని విమర్శించారు. పాలకొల్లులో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో దగ్గులూరులో రూ.475కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణమవుతోందన్నారు. ఇది పాలకొల్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ప్రాజెక్టు అని గుడాల గోపి వివరించారు. నిజాలను కూడా అబద్ధాలు చెప్పడంలో ఎమ్మెల్యే పీహెచ్‌డీ చేశారని ఎద్దేవా చేశారు. ఆయన మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి అడుగడుగునా అడ్డుకున్న ఎమ్మెల్యే నిమ్మలకు బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో టీటీడీ బోర్డు సభ్యులు మేకా శేషుబాబు, ఎంపీటీసీ యాంద్ర శైలజాకుమారి, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, అడబాల వెంకరమణ, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, యువజన విభాగంజిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఏనుగుపల్లి చంద్రశేఖర్, మడికి విక్రమ్, రెడ్డిమాసు నాగేంద్ర పాల్గొన్నారు.



కాపవరంలో మహిళలకు బొట్టుపెట్టి తన భర్త గుడాల గోపిని గెలిపించాలని కోరుతున్న భార్య మంగతాయారు

నేడు రామన్నపాలెంలో ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారం

మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెం గ్రామంలో శనివారం ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నరసాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సంక్షేమం అందించడంలో జగనన్న ముందంజ

మొగల్తూరు: రాష్ట్రంలోని ప్రజలకు మంచి పాలన, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందంజలో ఉన్నారని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ప్రజాశ్వీరాద ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని రామన్నపాలెం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని బందారువారిపేట, రాజుల వారి మెరక, రామన్నపాలెం, ఆకనవారితోట, పిట్టావారిపేట తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ప్రసాదరాజుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అదే ప్రాంతంలోని కృష్ణుని ఆలయం, షిర్డీ సాయి బాబా ఆలయంలోను ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలోని రామన్నపాలెం కాలువపై గతంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో నూతనంగా వంతెన నిర్మించుకున్నామని, రామన్నపాలెం నుంచి నరసాపురం మండలం వైఎస్ పాలెం వరుకు రహదారి నిర్మాణం పూర్తి చేసుకున్నామన్నారు. రామన్నపాలెం గ్రామంలో రాబోయే రోజుల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా లక్షలాది రూపాయలతో పైప్ లైన్‌లు, ప్రతీఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవల కోసం ప్రజలు కార్యాలయాలు వద్దకు వెళ్లే పనిలేకుండా గ్రామంలోనే సచివాలయం , రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతు భరోసా కేంద్రం నిర్మించుకోవడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా మీ గ్రామంలోనే ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో పాటు ప్రజల వద్దకు మెరుగైన వైద్య సేవల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటరూ తమ రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలకు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు అయితం ధనలక్ష్మి, ఆకన దుర్గ, నాయకులు కర్రి ఏసుబాబు, అనంత సుబ్రమణ్యం, కట్టా మూర్తి, కట్టా మస్తాన్, పి శ్రీనివాస రాజు,కలిదిండి వెంకట రాజు, రేవు రాంబాబు,కొల్లాబత్తుల సత్యానందం, వర్దనపు విజయ్ కుమార్, కుక్కల కరుణాకర్, ఆకన దొరబాబు, బొక్కా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపాలెంలో ఓటు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

జగన్‌తోనే పేదల అభ్యున్నతి



ఆచంట వేమవరంలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పేదల ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర భవిష్యత్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం ఆచంట మండలం ఆచంట వేమవరంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా పాద యాత్ర చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆచంట వేమవరంలో ప్రజలు శ్రీరంగనాథరాజుకు నీరాజనం పలికారు. పాదయాత్రలో గ్రామస్థులు వందలాదిగా పాల్గొని సంఘీభావం ప్రకటించారు. సీఎం జగన్ పాలన చేపట్టిన తర్వాతే పార్టీలకు అతీతంగా సంక్షేమం అందరికీ అందిందన్నారు. గతంలో సంక్షేమ లబ్ధి పేదలకు చేరడానికి జన్మభూమి కమిటీలు అడ్డంకిగా ఉండేవన్నారు. వాటి అరాచకాలను ఆపడానికే సీఎం జగన్ వలంటీరు వ్యవస్థను చేపట్టి ప్రజలకు అండగా నిలిస్తే ఆది నుంచి అక్కసు వెళ్లగక్కుతున్న చంద్రబాబు, వలంటీర్లపై జేబు సంస్థ ద్వారా ఫిర్యాదు చేసి వలంటీర్లకు అడ్డంకులు కలిగించారన్నారు. దీంతో నేడు పేదలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికలు కాగానే సీఎం జగన్ ప్రజల అవస్థలను రూపుమాపుతారన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్ జక్కంశెట్టి చంటి, ఉప సర్పంచ్ కొండేటి సురేష్, రాష్ట్ర వీవర్స్ కార్పొరేషన్ డైరెక్టరు అందే నాగ బసవన్న, వీరా వీరభద్రం, పోశెట్టి లీలా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఆచంట వేమవరంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



తూర్పుపాలెంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్: బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పెనుగొండ: డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చడానికి యువత ముందుకు రావాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలా మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్రి గౌరి సుభాషిణీ, కర్రి అనురాధా రెడ్డి, మట్టా కుమారి, గూడూరి దేవేంద్రుడు పాల్గొన్నారు. అలాగే కొడమంచిలి పంచాయతీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: సమసమాజ స్థాపనకు బాబూ జగ్జీవన్‌రామ్ అవిరళ కృషి చేశారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు పాలకొల్లు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు పట్టణ, మండలం, యలమంచిలి, పోడూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు యాళ్లవానిగరువులోని వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి గాంధీబొమ్మల సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బాబూ జగ్జీవన్‌రామ్ నిలువెత్తు విగ్రహానికి గుడాల గోపి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకా శేషుబాబు, ఖండవల్లి వాసు, పసుపులేటి వీరాస్వామి, రామాంజుల పెదమధు, లంక చిరంజీవి, మడికి విక్రమ్, సనమండ వీరాస్వామి, దిగమర్తి నాగరాజు పాల్గొన్నారు.

పోడూరులో...

పోడూరు: మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చాలని జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు యువతకు పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని యూత్‌సభ్యులు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ పెద్దిరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుంటూరి చంటిరాజు, నాగరాజు బాలాజీవర్మ, దిద్దే శ్రీను తదితరులు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్నాధపురం గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దిద్దే శ్రీను, స్థానిక నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.